
ఆకేరువాగు వరద ఉధృతికి నేలవాలిన పంట పొలాలు, ఇసుక మేటలు

కేసముద్రం మండలం కేసముద్రం విలేజ్ గ్రామానికి గ్రామంలో కోళ్ల ఫాంలో మృతిచెందిన కోళ్లు

మహబూబాబాద్ పట్టణ శివారులో మున్నేరువాగు వరద ఉధృతికి ధ్వంసమైన రోడ్డు

కేసముద్రం: మత్తడిపోస్తున్న వెంకటగిరి చెరువు

కాలం మిగిల్చిన కన్నీళ్లు

నర్సింహులపేట: రామన్నగూడెంలో నేలవాలిన బొప్పాయి చెట్లు

కురవి: ధ్వంసమైన ముత్యాలమ్మ చెరువు రోడ్డు

డోర్నకల్: వరద ఉధృతికి దెబ్బతిన్న వరి పొలాలు

- జిల్లాను ఆగం చేసి భారీ వర్షాలు
- ఎటు చూసినా కొట్టుకుపోయిన రోడ్లు, ధ్వంసమైన బ్రిడ్జిలు, కల్వర్టులు
- అస్తవ్యస్తంగా రవాణా వ్యవస్థ
- దెబ్బతిన్న వరి, పత్తి, మక్కజొన్న పంటలు
- పంట పొలాల్లో పెద్ద ఎత్తున ఇసుక మేటలు
- వరద ముంపు నుంచి తేరుకున్న గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు
- సాయం కోసం ఎదురుచూపులు

కాలం మిగిల్చిన కన్నీళ్లతో మానుకోట జిల్లా దీనావస్థలో ఉన్నది. ఎటు చూసినా కొట్టుకుపోయిన రోడ్లు, ధ్వంసమైన కల్వర్టులు, బిడ్జిలు, వేలాది ఎకరాల్లో నీట మునిగిన పంట పొలాలు, ఇసుక మేటలతో దయనీయ స్థితిలో ఉన్నది. వరద ముంపు నుంచి తేరుకున్న గ్రామాల్లో ప్రజలు ఆకలికేకలతో అల్లాడుతూ, సహాయక చర్యల కోసం ఎదురు చూస్తున్నారు. మూడు రోజులుగా ఏకధాటిగా కురిసిన అతిభారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. జిల్లాను కోలుకోలేని దెబ్బతీశాయి.

మహబూబాబాద్‌రూరల్/ నర్సింహులపేట/కేసముద్రం /డోర్నకల్/ నెల్లికుదురు/ దంతాలపల్లి/ చిన్నగూడూరు/ మరిపెడ/ కురవి, సెప్టెంబర్ 2: రెండు రోజులుగా కురిసిన అతిభారీ వర్షాలకు జిల్లా అతలాకుతలమైంది. ఆదివారం మధ్యాహ్నం నుంచి సోమవారం వరకు వాన తగ్గినా, వరద మాత్రం ఆగలేదు. వరద ఉధృతికి జిల్లా రవాణా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. పంటపొలాలు నీట మునిగాయి. పత్తి, వరి, మక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. వరద ప్రవాహానికి వరిపొలాల్లో ఇసుక మేటలు వేశాయి. మహబూబాబాద్ మండలం నుంచి ఇతర మండలాలకు వెళ్లే దారులు మొత్తం ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. పట్టణ శివారులోని బంధం చెరువు, నిజాం చెరువు మత్తడి పడుతున్నాయి. శనిగపురం, తాళ్లపూసపల్లి, జమాండ్లపల్లిలోని లోతట్టు ప్రాంతాల్లో ఇంకా వరదనీరు నిలిచి ఉంది. కొత్తగూడ మండలంలో 1.6 సెంటీమీటర్లు, గంగారంలో 1.7 బయ్యారంలో 1.8, గార్లలో 2.6, డోర్నకల్‌లో 1.2, కురవిలో 8.6, మానుకోటలో 3.7, గూడూరులో 7.7, కేసముద్రంలో 3.7, నెల్లికుదురులో 4.6, నర్సింహులపేటలో 4.2, చిన్నగూడూరులో 4.5, మరిపెడలో 3.7, దంతాలపల్లిలో 3.2, తొర్రూరులో 4.2, పెద్దవంగరలో 4.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. కేసముద్రం మండలంలోని అంబేద్కర్ సెంటర్‌లో సుమారు 4ఫీట్ల మేర నీరు నిలిచి దుకాణాలు, ఇండ్లలోకి చేరాయి. కొయ్యగూరి యాకూబ్ రెడ్డి ఫర్టిలైజర్ దుకాణం, గోదాముల్లో సుమారు రూ.25 లక్షల విలువైన కాంప్లెక్స్ ఎరువులు, యూరియా పూర్తిగా తడిసిముద్దయింది. ఇండ్లు, షాపుల్లోకి నీరు చేరి కంప్యూటర్లు, ఇతర గృహోపకరణలు దెబ్బతిన్నాయి. వరద ప్రవాహానికి వట్టి వాగు పరిసర ప్రాంతాల్లోని వరి పొలాల్లో ఇసుక మేటలు వేసింది. కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన సమ్మయ్య, అమీర్‌కు చెందిన కోళ్ల ఫాంలో సోమవారం కోళ్లు మృతి చెందాయి. సుమారు రూ.5లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. డోర్నకల్ మండలం ముల్కలపల్లి గ్రామ శివారులో ఆకేరు వాగుపై ఉన్న బ్రిడ్జి వరద ఉధృతికి కూలిపోయింది. చుట్టు పక్కల పంటపొలాల్లో ఇసుక మేటలు వేసింది. ముల్కలపల్లి నుంచి తిరుమలాయపాలెం వెళ్లే నూతన బ్రిడ్జి వద్ద రోడ్డు కోతకు గురైంది. వరద తాకిడికి గణేష్ నర్సరీ కొట్టుకుపోయి యజమానికి సుమారుగా రూ.50 లక్షల నష్టం వాటిల్లింది. తొర్రూరు మండలంలో తొర్రూరు నుంచి నర్సంపేటకు వెళ్లే ప్రధాన రహదారి అమ్మాపురం శివారులో వాగు ఉధృతికి బీటీ ధ్వంసమైంది. పలు గ్రామాల్లో రోడ్లు వరద కోతకు గురయ్యాయి. మండలంలో రెండు ఇళ్లు ధ్వంసమయ్యాయి. నర్సింహులపేట మండలంలోని ఫకీరతండా పరిధిలోని బొడ్డితండాకు చెందిన భూక్యా నాగు, బాలు, గుగులోత్ రవికి చెందిన ఆరు పశువులు వాగులో కొట్టుకుపోగా, రూప్లాతండాకు చెందిన బానోత్ సురేశ్ నాలుగు పశువులను కాపాడాడు. చాలా గ్రామాల్లో ప్రజలు మిషన్ భగీరథ నీరు రాక, వ్యవసాయ బావుల నుంచి తెచ్చుకునేందుకు కరెంట్ లేక తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందిలు పడుతున్నారు.గాలివానకు రామన్నగూడెంలో బొప్పాయి తోట నేలవాలింది. పలు గ్రామాల్లో నీట మునిగి పత్తి చేను నల్లబారింది. మండలంలో 3 చెరువులు, 5 కుంటలు తెగిపోవడంతోపాటు 8 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. దంతాలపల్లి మండలంలో పాలేరు వాగు ఉధృతికి కుమ్మరికుంట్ల, పెద్దముప్పారం, వేములపల్లి, రామనుజపురం, లక్ష్మీపురం గ్రామాల్లో పంటలు దెబ్బతీన్నాయి. పెద్దముప్పారం వద్ద లోయర్ బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహిస్తుండడంతో గ్రామానికి రాకపోకలను నిలిచిపోయాయి. చిన్నగూడూరు మండలంలో గుండంరాజుపల్లి, జయ్యారం, విస్సంపల్లి, టీసీ తండాల్లో చెరువులకు గండ్లు పడి నీరంతా వృథాగా ఆకేరు వాగులో కలుస్తున్నది. ఆకేరు ఒడ్డున ఉన్న గంగమ్మ, పెద్దమ్మ తల్లి ఆలయాలు దెబ్బతిన్నాయి. జిన్నలవాగు ప్రవాహంతో చిన్నగూడూరు నుంచి గుండంరాజుపల్లి మీదుగానర్సింహులపేటకు రాకపోకలు నిలిచిపోయాయి. మరిపెడ మండలం తండధర్మారం శివారు సీతారాంతండాను ఆకేరు వాగు చుట్టుముట్టింది. ఒక్కసారిగా ఇండ్లలోకి నీరు చేరడంతో తండావాసులు అరిగోసపడ్డారు. ఇండ్లల్లోని సామగ్రి, ధాన్యం, డబ్బులు, విలువైన పత్రాలు, దుస్తులు తడిసిముద్దయ్యాయి. ఇండ్లలోకి మురికినీరు, బురద చేరి బిక్కుబిక్కుమంటూ గడిపారు. సీరోలు ఎస్సై నగేశ్ సిబ్బంది, రెస్క్యూటీంతో తండాకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. సుమారు వందమందిని సుక్షిత ప్రాంతాలకు తరలించారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలిని జోలెకట్టి స్థానికుల సహాయంతో సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. కురవి, సీరోలు మండలాల్లోని పలు గ్రామాల్లో రోడ్లు ధ్వంసమయ్యాయి.

బయ్యారం: విద్యుత్ లైన్లకు మరమ్మతు చేస్తున్న సిబ్బంది

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, రామచంద్రాపురం కాపురస్తులగు శ్రీ మల్లం ప్రతాప్, తండ్రి: మల్లేషం, నివాసం: గ్రామము రామచంద్రాపురం, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్టర్ గ్స్ట్ దస్తావేజు నెం. 9511/2024, తేది: 27-07-2024, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిస్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇ.నెం. 1-7-4/11/F/6 విస్తీర్ణం 126.00 చ.గ. లేదా 105.35 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: 30 ఫీట్ల వైడ్ రోడ్డు, పడమర: రేఖ అశోక్ గారి గృహము, ఉత్తరం: పయ్యావుల రాములు గారి స్థలం, దక్షిణం: వనపర్తి విజయలక్ష్మి గారి స్థలం.
తేది. 02-09-2024
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్,
మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

నెల్లికుదురు: నీటి ప్రవాహంలో కొట్టుకపోయిన ఆటోను లాక్కొస్తున్న గ్రామస్తులు

చిన్నగూడూరు: ఆకేరు వాగు ఉధృతితో ధ్వంసమైన గంగమ్మ ఆలయం

నర్సింహులపేట: రామన్నగూడెంలో నీటిలో మునిగి నల్లబారిన పత్తి చేను

తొర్రూరు నుంచి నర్సంపేటకు వెళ్లే రహదారిలో అమ్మాపురం శివారులో దెబ్బతిన్న బీటీ రోడ్డు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE
★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-000

CHANGE OF NAME
★I, KARTHEEK REDDY MATTA F/o MATTA ADITH REDDY R/o 6-2-41 KAKAJI COLONY HANAMKONDA WARANGAL TG 506001 GOT CHANGED MY MINOR SONS NAME TO MATTA AADITH REDDY.
NT-331741

★I, KARTHEEK REDDY MATTA F/o MATTA ARADYA SIRI REDDY R/o 6-2-41 KAKAJI COLONY HANAMKONDA WARANGAL TG 506001 GOT CHANGED MY MINOR DAUGHTERS NAME TO MATTA AARADHYA SIRI REDDY.
NT-331741

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

అధైర్యపడొద్దు.. ఆదుకుంటాం

మంత్రి సీతక్క, వరద ప్రాంతాల్లో పర్యటన

నెల్లికుదురు/మహబూబాబాద్ రూరల్/బయ్యారం/ ఇనుగుర్తి/ గంగారం, సెప్టెంబర్ 2 : జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం మంత్రి సీతక్క పర్యటించారు. వరద ముంపుతో నిరాశ్రయులైన వారిని ఓదార్చారు. ఎవరూ అధైర్యపడొద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. జలదిగ్బంధంలో చిక్కుకున్న నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో, మహబూబాబాద్ పట్టణంలో దెబ్బతిన్న రోడ్లు, మునిగిన కాలనీలు, రాళ్ల వాగును, బయ్యారం శివారులోని అలిగేరు వాగును, రామచంద్రాపురంలో కూలిన జిన్నారవు భాస్కర్ ఇంటిని, పందిపంపుల వాగు, గంగారం మండలంలో లోవెల్ బ్రిడ్జిని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో కూలిన గోడను ఆమె ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్‌తో పరిశీలించారు. ఇనుగుర్తి మండలంలో కాసేపు ఆగి స్థానికులతో మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని బాధితులు సమస్యలను ఏకరువు పెట్టారు. సహాయక చర్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జరిగిన నష్టంపై ఆయా ప్రాంతాల్లో అధికారులతో సమీక్షలు నిర్వహించారు. పలు గ్రామాల్లో సీతక్క మాట్లాడుతూ.. ఇండ్లు కూలిపోయిన నిరాశ్రయులకు వారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, అధైర్యపడొద్దన్నారు. బాధితులందరికీ తక్షణ సాయం అందజేస్తామన్నారు. చెరువులకు మరమ్మతు చేపట్టి వినియోగంలోకి తేవాలని ఐబీ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థలు తమ వంతుగా బాధితులకు సాయం చేయాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పలు మండలాల్లో పర్యటిస్తున్న మంత్రి సీతక్కను రుణమాఫీ కాని రైతులు కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. రూ.2లక్షల లోపు రుణాలు తీసుకున్న వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని మంత్రిని వేడుకున్నారు. ఆమె వెంట జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్‌లు ఉన్నారు.

నెల్లికుదురు: రావిరాలలో పర్యటిస్తున్న మంత్రి సీతక్క

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, సెప్టెంబర్ 2: భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండలంలోని నాంచారిమడూర్ గ్రామానికి చెందిన వంగాల మల్లారెడ్డి బొప్పాయి తోట వర్షాలకు నేలవాలగా, ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మూడు రోజులుగా కురిసిన వర్షాలకు నష్టపోయిన ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం నాంచారిమడూరు చెరువు ముత్తడిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంజి విజయపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కిసాన్ సెల్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

బొప్పాయి తోటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే


రావిరాలలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

వరద బాధితలకు నిత్యావసరాల పంపిణీ

నెల్లికుదురు, సెప్టెంబర్ 2 : రావిరాల గ్రామంలోని వరద బాధితలకు ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ దంపతులు సోమవారం నిత్యావసర సరుకులు పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్షణ సహాయక చర్యల్లో భాగంగా బాధితులకు దుప్పట్లు, చీరెలు, దుస్తులు, నిత్యావసర సరుకులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని సత్యపాల్‌రెడ్డి, యాదవరెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, రవి, వేణు పాల్గొన్నారు.


తన స్నేహితులను కలుసుకున్న ఏపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

వదరలతో మానుకోటలో ఆగిన రైలు

- ఇబ్బందిపడిన మాజీ మంత్రి సోమిరెడ్డి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి స్పందించటంతో హర్షం

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 2 : వరదల వల్ల శనివారం మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న సింహపురి ఎక్స్‌ప్రెస్‌ను నిలిపివేశారు. అందులో ఏపీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఉన్నారు. రైలును నిలిపివేయడంతో ఆయన తనకు పాత పరిచయమున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఫోన్ చేశారు. ఆయన పట్టణంలో ఉన్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డికి సమాచారం ఇచ్చారు. రామ్మోహన్‌రెడ్డి వెంటనే స్టేషన్‌కు వెళ్లి సోమిరెడ్డిని కలిసి తన ఇంటికి తీసుకెళ్లారు. అల్పాహారాన్ని అందించారు. కొంతవిరామం తర్వాత వేరే రైలులో అతను వెళ్లిపోయారు. దయాకర్‌రావు అనుచరులు చూపిన మర్యాదకు సోమిరెడ్డి ఫిదా అయ్యారు. ఫోన్ చేసిన వెంటనే ఎర్రబెల్లి స్పందించడంపై సోమిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

ప్రజలకు అండగా ఉంటాం..

డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

డోర్నకల్, సెప్టెంబర్ 2 : ముంపు ప్రాంతాల ప్రజలు, పంటలు నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని, అండగా ఉంటామని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రాంచంద్రూనాయక్ అన్నారు. సోమవారం ఆయన ఆకేరువాగు ఉప్పొంగి ముంపునకు గురైన డోర్నకల్ మండలంలోని ముల్కలపల్లి, సీరోలు మండలంలోని అందనాలపాడు, దుబ్బతండా, మోదుగడ్డతండాల్లో పర్యటించారు. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, హనుమ, రైతులు పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

చెరువుల కట్టలకు మరమ్మతు

తొర్రూరు, సెప్టెంబర్ 2: మండలంలోని మాటేడు, వెలికట్ట చెరువులు, వాగుల వద్ద కట్టలకు బుంగలు పడే అవకాశం ఉండడంతో నీటి పారుదల శాఖ అధికారులు మరమ్మతు చర్యలు మొదలుపెట్టారు. ఏఈ శ్రీనివాస్ పర్యవేక్షణలో సోమవారం మాటేడు పెద్దచెరువు కట్టకు వెలికట్ట చెరువు కట్టకు బుంగపడకుండా ఇసుక బస్తాలు వేయించారు. హరిపిరాలలోని నక్కలవాగు తూము పక్కన మట్టి కుంగడంతో మరమ్మతు పనులు చేయిస్తున్నారు.మడిపల్లి పరిధిలోని ఉప్పరవాణి కుంటకు బుంగ పడి సుమారు 20 ఎకరాల ఆయకట్టు నీట మునిగినట్లు సమాచారం.

డీసీఎం డ్రైవర్ పైన కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 2 : డీసీఎం డ్రైవర్‌పై సోమవారం రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. రూరల్ ఎస్సై దీపికా రెడ్డి కథనం ప్రకారం.. ఆదివారం అర్ధరాత్రి ఈదులపూసపల్లి శివారులోని రాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అటు వెళ్లొద్దని అక్కడ ఉన్న సిబ్బంది చెప్పినా వినకుండా రాజమండ్రికి చెందిన డీసీఎం డ్రైవర్ ప్రసాద్ వాహనాన్ని తీసుకెళ్లాడు. నిబంధనలు అతిక్రమించినందుకు ప్రసాద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దెబ్బతిన్న స్తంభాలను పునరుద్ధరించాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 2 : వర్షంతో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ సీఎండీ కర్నాటీ వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జిల్లాలో మున్నేరు, ఆకేరు వరద ఉధృతికి కొట్టుకుపోయిన పరిసరాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటమునిగిన ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించి మరమ్మతు చేయాలన్నారు. 11కేవీ స్థానంలో శాశ్వత పరిష్కారం కోసం నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో అకాల వర్షానికి 700 స్తంభాలు, 106 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారని, సుమారు రూ.35లక్షల నష్టం వాటిల్లిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ నరేశ్, మానుకోట డివిజన్ డీఈ విన్‌యోక్ మార్, ఏడీఈ కవిత, ఏఈలు సంగీత, నవ్య పాల్గొన్నారు.

సీతారామ ఆలయంలో చోరీ

దంతాలపల్లి : బొడ్లాడ గ్రామంలోని సీతారామ దేవస్థానంలో చోరీ జరిగింది. ఆలయంలోకి చొరబడిన గుర్తుతెలియని వ్యక్తులు ఆలయ ద్వారానికి ఉన్న తాళాలను పగులగొట్టి గర్భగుడిలోకి వెళ్లి సీతమ్మ తల్లికి అలంకరించిన రెండు గ్రాముల బంగారు పుస్తెలు, మెట్టెలు, రాముడికి అలంకరించిన ఆభరణాలను అపహరించారు. పోలీసులు క్లూస్ టీమ్ సాయంతో దుండగుల వేలిముద్రలను సేకరించారు.

బిల్లులు లేకుండా విక్రయించొద్దు

తొర్రూరు, సెప్టెంబర్ 2 : బిల్లులు లేకుండా ఎరువులు, పురుగు మందులు రైతులకు విక్రయించొద్దని ఏడీఏ విజయ్‌చంద్ర సూచించారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని ఎరువులు, పురుగు మందుల షాపులను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ఆధార్ కార్డు తీసుకొచ్చిన వారికే పురుగు మందులు ఇవ్వాలన్నారు. కంతాయపాలెం గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి, పత్తి పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళీమోహన్, హరిపిరాల వ్యవసాయ విస్తరణ అధికారి ఆమని, రైతులు పాల్గొన్నారు.

పానుగోడు చెరువుకు గండి

అప్రమత్తమై పూడ్చిన గ్రామస్తులు

గూడూరు, సెప్టెంబర్ 2 : మండంలోని పానుగోడు చెరువుకు గండిపడంతో గ్రామస్తులు సోమవారం పూడ్చివేశారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు పానుగోడు గ్రామ ఊర చెరువుకు తూము వద్ద గండిపడి నీరు వృథాగా పోతుండటంతో గ్రామస్తులు గమనించి పంచాయతీ కార్యదర్శి విజయకు సమాచారం అందించారు. వెంటనే కార్యదర్శి గ్రామస్తులను చెరువు వద్దకు తీసుకెళ్లి గడ్డి, మట్టి బస్తాలతో గండిని పూడ్చివేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బొల్లికొండ మధు, నలమాస శ్రీనివాస్, కర్రె యాకయ్య, బొల్లికొండ సుధాకర్, బుర్ర సుధీర్, మేర్గు యాకయ్య పాల్గొన్నారు.